ఈనాడు
అమరావతి
కృష్ణా
శనివారం జనవరి 25, 2025 7



# సాంకేతిక నైపుణ్యాలతోనే అవకాశాలు

**తేలప్రోలు(గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే:** అత్యాధునిక సాంకేతికతతో కూడిన నైపుణ్యాలను పెంపొందించుకోవడంతోనే సమాజంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని విశ్రాంత ఐపీఎస్ అధికారి మండవ విష్ణువర్ధన రావు అన్నారు. ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ కళాశాలలో రెండ్రోజుల పాటు జరిగే జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ యువర్ ఫెస్ట్-2025లో ఛైర్మన్ సుంకర రాంబ్రహ్మాం, సేల్స్, మార్కెటింగ్ జీఎం రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ డా. ప్రసాద్‌తో కలిసి ఆయన శుక్రవారం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. క్రమశిక్షణతో కూడిన విద్య వ్యక్తికి, కుటుంబానికి, సమాజానికి చాలా అవసరమన్నారు. సాంకేతిక రంగంలో వస్తున్న ఏఐ ఇతర మార్పులకు అనుగుణంగా నూతన ఆలోచనలు, ఆవిష్కరణలు చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. టెక్నో ఫెస్ట్‌లతో కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన సాంకేతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విజేతలకు ధ్రువపత్రాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్ డా. శ్రీహరిబాబు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న విశ్రాంత ఐపీఎస్ అధికారి విష్ణువర్ధనరావు, వేదికపై ఛైర్మన్ రాంబ్రహ్మాం

# ఉషారామాలో జాతీయస్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్-2025 ప్రారంభం

**ఉంగుటూరు, జనవరి 24 (ఆంధ్రజ్యోతి) :** విద్యార్థులు చదువుతోపాటు ఉద్యోగంలో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలు పెంపొందించుకోవాలని విశ్రాంత డీజీపీ (ఐపీఎస్) మండవ విష్ణు వర్ధనరావు సూచించారు. తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాలలో రెండురోజులపాటు జరిగే జాతీయస్థాయి టెక్నోకల్చరల్ ఫెస్ట్-2025 శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. యువర్ ఫెస్ట్‌ను ప్రారంభించిన కళాశాల ఛైర్మన్ సుంకర రామబ్రహ్మం మాట్లాడుతూ, విద్యార్థులు తమ టెక్నికల్ స్కిల్స్‌ను పెంపొందించుకోవడానికి ఇలాంటి ఫెస్ట్‌లు ఎంతగానో దోహదపడతాయన్నారు. విశిష్టఅతిథిగా హాజరైన ఇండియన్ టెలీకామ్ సర్వీసెస్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ వై.రవీంద్రనాథ్ మాట్లాడుతూ ప్రస్తుతం సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు రాణించాలని సూచించారు.




ప్రసంగిస్తున్న విశ్రాంత డీజీపీ విష్ణువర్ధనరావు

సాక్షి
కృష్ణాజిల్లా
శనివారం ၊ 25 ၊ జనవరి ၊ 2025



# నైపుణ్యంతోనే ఉద్యోగ అవకాశాలు



**ఉంగుటూరు:** విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం వలన ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని విశ్రాంత ఐపీఎస్ అధికారి మండవ విష్ణువర్ధనరావు అన్నారు. ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామ ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజుల జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్– 2025 వేడుకలు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విష్ణువర్ధనరావు మాట్లాడుతూ పెద్దల పట్ల గౌరవం కలిగి సమాజంలో మంచి వ్యక్తులుగా ఎదగాలని సూచించారు. సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు ఫెస్ట్‌లు దోహదపడతాయని పేర్కొన్నారు. సృజనాత్మక పోటీలు, ప్రతిభ ఆధారిత సాస్కృతిక ప్రదర్శనలు, సాంకేతిక కార్యక్రమాలతో పాటు 30 స్టాల్స్ ఏర్పాటు చేశారు. మొదటి రోజు టెక్నికల్ క్విజ్, పేపర్ ప్రజెంటేషన్, టెక్నోథాన్ వంటి అంశాలలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సుంకర రాంబ్రహ్మం, ఐటీఎస్ ప్రిన్సిపాల్, జనరల్ మేనేజర్ వై.రవీంద్రనాథ్, కళాశాల ప్రిన్సిపాల్ జేవీకే ఎస్వీ ప్రసాద్ పాల్గొన్నారు.

PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 173 | విజయవాడ, శనివారం 25 జనవరి 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 25 January 2025 | Rs






## ఉషారామాలో టెక్నో కల్చరల్ ఫెస్ట్ ప్రారంభం

**ప్రజాశక్తి-ఉంగుటూరు :** విద్యార్థులు ఉద్యోగంలో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని రిటైర్డ్ ఐపీఎస్ మండవ విష్ణువర్ధన్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని ఉషా రామా ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో రెండు రోజులు జరగనున్న జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్ శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సాంకేతిక కార్యక్రమాలు, సజనాత్మక పోటీలు, ప్రతిభ ఆధారిత సాంస్కృతిక ప్రదర్శనలు లాంటి 31 పైగా స్టాల్స్‌తో అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సాంకేతిక సజనాత్మకత పోటీలకు నమోదు చేయించుకోగా 3450 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమం ప్రారంభ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న విష్ణువర్ధన రావు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలంటే క్రమశిక్షణ, పట్టుదల, నిజాయితీ కష్టపడే తత్వం కలిగి ఉండాలని, తద్వారా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం సులభతరం అవుతుందని అన్నారు. టెక్నికల్ క్విజ్, పేపర్ ప్రెజెంటేషన్,జెట్ రాకెట్స్, టెక్నికల్ జామ్, టెక్నో థాన్ తదితర అంశాలపై మొదటి రోజు పోటీలు నిర్వహించారు. విజేతలకు కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం,ఐటీఎస్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ వై రవీంద్రనాథ్ నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటిఎస్ సేల్స్ అండ్ మార్కెటింగ్ సిఎం జనరల్ మేనేజర్ వై రవీంద్రనాథ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జివికెఎస్ వి ప్రసాద్ పాల్గొన్నారు.